# "ఆడాళ్ల అవసరసభ."

ద్విభాష్యం వెంకటరమణయ్యగారు.

నువ్వుకూడా వస్తేగాని కోరమ్ పూర్తిగాదు. కష్టపడి చాలమందిని చేర్చాను. రావాలి కాంతం. అన్న పిలుపు వినబడింది. నాప్రక్కను పడుకున్న కాంతం వెళ్లిపోయింది. నాకేమీతోచిందికాదు. ఆడాళ్ల అవసరసభ తీర్మానాలు విందామని చాటుగా కూర్చున్నాను. అవేళ మావ్వారిమేష్టారు ఊళ్లో లేనందువల్ల వారింట్లో ఈసభ ఏర్పాటుచేశారు. ప్రార్థనవగైరాలన్నీ నేవెళ్లేటప్పటికే జరిగిపోయాయి గాబోలు. కరణంగారి పెళ్లాం అధ్యక్షురాలుగా ఎన్నుకోబడ్డారట. ఒకసన్నని కంఠం వినబడింది. ఇదివరలో అనేకసమావేశాలు చేశాము. ఎన్నితీర్మానాలో చేశాము. సృష్టికర్తగారికి పంపుకున్నాము. బుట్టదాఖలాచేశారో తీరికలేక చూడలేదో తెలీదు. ఈ వేళటి తీర్మానంమాత్రం అత్యావశ్యకము. ఏమంటారా? మనకు పురుషులతో సమానహక్కులున్నాయనీ, మన కష్టాల్లోసగం పురుషులు అనుభవించి తీరాలనీ మనకు తెలిసినవిషయం; న్యాయమైనది కూడాను. అందుచేతనే నవమాసములు మనంమోసేస్తేపిల్లల్నికనడంపూచీ మగవాళ్లకే చెందించవలసినదని మనం తీర్మానంచేసి పంపిస్తే జిల్లామహిళామండలివారు కనడం ఆడవాళ్లదీ పెంచడం పురుషులదీ అని తీర్మానాన్ని సవరించి రాష్ట్రమహిళామండలికి పంపిస్తే వారు ఆడాళ్లను ఆడాళ్లు మొగాళ్లని మొగాళ్లుకని, పెంచాలనీ సవరించి పంపారు. అదలా పెండింగులోనే ఉందనుకోండి. అయినా మనం మరోతీర్మానం (మరోవిషయమైనాసరే) చేసి పంపిస్తేగాని మనమహిళామండలి చేసేపన్లు ఏవీ కనుపించవు. కాబట్టి ఏమిటంటే

(సభలో) అసలు విషయం తేలడంలేదు త్వరగా ఇంటికి వెళ్లాలి.

అదే వద్దు. ఇంటివద్ద మీమీభర్తలు కనిపెట్టుకుంటారని బాధపడకండి. అవి ఉన్నన్నాళ్లు మనకు సౌఖ్యం జీరో. ఇప్పుడు ప్రస్తుతకథల్లో చూస్తున్నాముగదా చాలాకథలు. అవి మనలో మనం చదువుకోవడానికే చాలా ఏహ్యంగా ఉంటున్నాయి. ఏమంటే స్త్రీ లేనికథ ఉండదు స్త్రీ ఉండగానే చిక్కువస్తూంది. నఖశిఖపర్యంతం వర్ణించకుండా కథలోనికి దిగడంలేదే కవికూడాను. మనం కథలు వ్రాసేటప్పుడు పురుషుల సర్వాంగాలు వర్ణిస్తున్నామా? ప్రతికథలోను స్త్రీలనుగూర్చి, వక్షోజముల తీరు, కటిసౌష్టవము మొదలైనపదాలతో వర్ణించి పారేస్తేనేగాని వ్రాసేకవికీ, వినేవాడికీ చదివేవాడికీ మతిఉండదు. ఇంత నీచులమైపోయాము మనము పైగా అంతటితో వదలక వ్యంగ్యచిత్రాలు (Naked) వేసేసి చంపేస్తున్నారు. ఆడాళ్లు మొగాళ్లు ఉన్నచోట చదివేపత్రికల్లో అలాటివి బాగుంటాయా? ఆనేనా ఆలోచించక్కరలేదూ? ఏకథలోనైనా స్త్రీకి దెబ్బలు తగిలినప్పుడు పురుషు లుపచారములుచేస్తూ చెయ్యిమాత్రం వక్షముమీదనుంచి తియ్యడని వ్రాస్తున్నారు. దాన్తో బాధకూడా పోతోందంటున్నారు. ఇంతకంటె ఘోరం ఏంకావాలి? మేము వీధులంట నడిచివెళ్లినా! అన్నం వగైరాలు వడ్డించేటప్పుడే నాపవిటజారితే వర్ణించేసి ఎన్నోదురుద్దేశాలతో ప్రవర్తిస్తారు. వీటికన్నిటికీమూలము మన (అటుఇటుచూచి) ఎవరూమగవాళ్లులేరుగదా? వక్షోజాలేగదా కారణమవుతున్నాయి. ఇవి ఇక

ఉన్నందువల్ల మనకు స్వలాభ మాలోచిద్దామా? ఏమీా కనపడదు. ప్రస్తుతకాలాన్ననుసరించి చూస్తే మనబిడ్డలకు మనం స్తన్యము ఇవ్వటంలేదు. పాలులేకనే అని కొందరంటున్నాము. ఉండీ మోటు అని మానేస్తున్నారని కొందరు మనపై మోపేనిందవల్లనైతేనేమి మనపిల్లల కుపయోగం ఏమీాలేదు. ఇటువంటి నిరుపయోగమైన ఈద్వయాన్ని తీసేసి పురుషుల కామాతురతను తొలగించి స్త్రీలమానమును కాపాడమని బ్రహ్మగారికి తీర్మానం వ్రాశాను అందరు ఏకగ్రీవంగా అంగీకరించాలి. ఈతీర్మానం బ్రహ్మగారు పాటించారంటే మనలను గురించిన ఎట్టి చెడ్డకథలు పత్రికలకు ఎక్కవు. లోకంలో జరుగవు అని ఘంటాపథంగా చెప్పవచ్చును.

నాకు నవ్వువచ్చింది. సన్నకంఠం ఆగిపోయింది. బాగుంది. ఏకగ్రీవంగా ఆమోదించాము అని సభలో కేకలు. మళ్లీ సన్నకంఠం ఈతీర్మానాన్ని రిజస్టరుగా పంపిస్తేలాభం జరుగలేదు స్వయంగా ఎవర్నైనాపంపాలి స్త్రీ పక్షంతరపున అనగానే మాఆవిడలేచి మాఆయనకు, 'నెరజాణ'కు పరిచయం ఎక్కువ. నెఱజాణద్వారా మా ఆయన పంపే ఏర్పాటునే చేస్తాను ఆకాపీ నాకివ్వండి అంది.

మా ఆవిడ ఇంటికి వచ్చేవేళయింది గనుక చడీచప్పుడూగాకుండా ఇంటికివచ్చి పడుక్కున్నాను. ముసుగు పెడుతున్నాను నవ్వు పైకికనబడకుండాను. తలదగ్గరనున్న లైటుచిమ్నీ చేతికితగిలి చుర్రుమంది. అమ్మో అని లేచాను. ప్రక్కను తమలపాకులు చేత్తోపట్టుకుని కాంతం నిలుచుంది. నేను నవ్వుతోన్నప్పుడే వచ్చి నిలుచున్నానని చెప్పింది. కాగితాలేవి అన్నాను. తలపైపున క్రిందపడ్డ పత్రిక తీసి ఇచ్చింది. చూద్దునుగదా ఈగ్రంథం జరిగేముందు నేను చదివినపత్రికే అది. ఒకకథలో సగంచదివేను. ఆపేజీకూడా మారలేదు. అందలి కథావిశేషంలో పైచెప్పిన వర్ణనలు వగైరా కలిగిఉండడం ఇంత కల రావడానికి కారణమైంది అని కాంతంతో అన్నాను.

N. B. ఇంతవరకు నేనీమాత్రమువ్యంగ్యమైన కథనైనను వ్రాయలేదు. కథలోపము లేకుండ ఇట్టి వర్ణనలులేకనె వ్రాయవచ్చును. కావున కథకులు కినుకవహించక స్త్రీ పురుష లోకచోనుండినను చదువుటకు వీలగుకథలనే వ్రాసిన బాగుండును. మరియొకలాగున భావించక పత్రికాధిపతులుకూడ జాగ్రత్తను గైకొందురుగాక. ఈయుద్దేశమును చెప్పుటకుమాత్రమే పైకథ వ్రాయబడినది. క్షమాపణ.

## సమావేశము.

'శ్రీగజపతిరాయవర్మగారు.'

[కాళిదాసు నామాన్ని శకుంతల ప్రతివాని చెవిలోను వేసింది. ఖండాంతరవాసులుగూడ గుమ్మయిపోయారు. ఎవర్కితోచినట్లు వాళ్లు ఆనందాన్ని వెలిబుచ్చుకున్నారు. ఎన్నోభాషల్లోకి అనువర్తించుకున్నారు. నెరజాణ సంపాదకీయం లోపమేమైనా తెలుపుతుందేమోనని నాకు తోచినదిలా వ్రాశాను. ముక్కోపులుంటే వార్కి నాప్రొక్కులు.]

పొదలలోను వాట్లోను దూరినట్లుదుష్యంతుని చెదరిపోయినజుట్టు చెబుతుంది. చాలాఅలసిపోయాడు. ఆప్రదోషకాలపు నీరెండల్లోముక్తాఫలాల్లా మెరిసి